మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఆహ్వానం



మంత్రికి ఆహ్వానపత్రాన్ని అందజేస్తున్న ఆలయ కమిటీ ప్రతినిధులు

గౌలిపురా: ఆషాఢ మాసం బోనాల ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 29న గౌలిపురా మురాద్‌మహల్‌లోని నల్ల పోచమ్మ ఆలయం ఆధ్వర్యంలో ఆలంపూర్ జోగులాంబ ఆలయంలో అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించనున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. జోగులాంబ అమ్మవారికి పట్టు వస్త్రాల సమర్పణకు హాజరుకావాలని కోరుతూ ఆలయ కమిటీ ప్రతినిధులు మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి ఆహ్వాన పత్రం అందజేశారు.

ఎమ్మెల్యే రాజాసింగ్ క్షమాపణ చెప్పాలి



మాట్లాడుతున్న ఆనంద్‌కుమార్ గౌడ్

అబిడ్స్: బోనాల సంప్రదాయాలను దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే రాజాసింగ్ వెంటనే క్షమాపణ చెప్పాలని నియోజకవర్గం బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు ఎం.ఆనంద్‌కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. బోనాల ఉత్సవాలకు ఎమ్మెల్యే రాజాసింగ్‌ను ఆహ్వానించొద్దని ఆయన నిర్వాహకులకు విజ్ఞప్తి చేశారు. గురువారం తన కార్యాలయంలో మాట్లాడుతూ..బోనాల సందర్భంగా డీజేలు, బ్యాండ్ మేళాలు పెట్టొద్దని, నృత్యాలు చేయొద్దని ఎమ్మెల్యే రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలు బోనాల సంప్రదాయాన్ని దెబ్బతీసేలా ఉన్నాయన్నారు. బోనాల పండుగకు కల్లు, లేదా మద్యం సాకపెట్టడం తరతరాలుగా వస్తున్న ఆచారమని ఆయన పేర్కొన్నారు.

సీపీఎం నాయకుల నిరసన



సంతోష్‌నగర్: ఇరాన్‌పై కొనసాగుతున్న ఇజ్రాయిల్ దాడులను ఖండిస్తూ గురువారం ఐ.ఎస్.సదన్ చౌరస్తాలో కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ నిరసనకు సీపీఎం దక్షిణ జిల్లా యూనిట్ నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా సీపీఎం దక్షిణ జిల్లా కార్యదర్శి విట్టల్ మాట్లాడుతూ.. ఇజ్రాయెల్ అంతర్జాతీయ చట్టాలు, ఒప్పందాలను ఉల్లంఘించిందని..ఇరాన్‌పై ఏకపక్ష దాడులు చేస్తుందని విమర్శించారు. నాయకులు మీనా, అబ్దుల్ లతీఫ్, మహ్మద్ జోహేబ్, బాలు నాయక్, సత్తార్, సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్ శశికళ కృష్ణ

అబిడ్స్: మంగళ్‌హాట్ డివిజన్ నలుమూలలా అభివృద్ధి పనులు వేగవంతంగా చేపడుతున్నామని కార్పొరేటర్ శశికళ కృష్ణ పేర్కొన్నారు. గురువారం బోయిగూడ కమాన్ వద్ద నిర్మించే రూ.15.75 లక్షల పైపులైన్ పనులను ఆమె ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ..డివిజన్‌లోని ప్రతి ప్రాంతంలో రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు చేపడుతున్నామన్నారు. ప్రజలు ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తెస్తే ఎమ్మెల్యే రాజాసింగ్ సహకారంతో పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. నరహరి, మధు, రవీందర్ సింగ్, సంతోష్ గౌడ్, సురేష్ సింగ్, అర్జున్ సింగ్, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

బుద్ధుని బోధనలు అనుసరణీయం



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఆంజనేయరెడ్డి తదితరులు

గన్‌ఫౌండ్రీ: బుద్ధుని బోధనలు అనుసరణీయమని విశ్రాంత డీజీపీ సి.ఆంజనేయరెడ్డి అన్నారు. గురువారం రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో లతారాజ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ ఎడ్లూరి తెలుగులోకి అనువాదించిన బోధిసత్వ అంబేడ్కర్ బుద్ధ ధర్మ మిషన్ పుస్తకావిష్కరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బుద్ధుని బోధనలు నాడు ప్రపంచంలో పలు దేశాలపై ప్రభావం చూపాయని గుర్తుచేశారు. మహారాష్ట్ర రిటైర్డ్ ఐఏఎస్ శ్యామ్ తగాడే, మోక్షానంద బుద్ధ విహార ప్రతినిధి బిక్కు ధర్మ రక్షిత, బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు పరందాములు, పీపుల్స్ ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి టి.సురేష్, లతారాజ ఫౌండేషన్ ట్రస్టీ కెకె.రాజ పాల్గొన్నారు.

బోనాల ఉత్సవాలకు మహంకాళేశ్వర ఆలయం సిద్ధం

- ముస్తాబవుతున్న ఆలయం
- 27న మహాభిషేకం, 28 నుంచి రుద్ర సహిత త్రిశత చండీ మహాయాగం
- 21 రోజుల పాటు కొనసాగనున్న యాగం



మీరాలంమండి మహంకాళేశ్వర ఆలయంలో కొలువుదీరిన అమ్మవారు

చార్మినార్: బోనాల ఉత్సవాల పురస్కరించుకొని నిర్వహించనున్న రుద్ర సహిత త్రిశత చండీ మహాయాగం సందర్భంగా మీరాలంమండి మహంకాళేశ్వర ఆలయాన్ని అందంగా ముస్తాబు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఈ నెల 27న ఉదయం 7 గంటలకు మహంకాళేశ్వరి మహాభిషేకంలో భాగంగా గణపతి, సుబ్రహ్మణ్యస్వామి, ఆంజనేయస్వామి, నవగ్రహ దేవతా విగ్రహాలకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. ఇక యాగం సందర్భంగా భక్తులకు ఎక్కడ ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా నిర్వాహకులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు. ఆలయ గోపురంతో పాటు ఆలయ ప్రాంగణం, గర్భగుడి, ప్రధాన ద్వారం, ధ్వజ స్తంభాన్ని చక్కగా తీర్చిదిద్దుతున్నారు.

28 నుంచి జులై 18 వరకు..

ఈ నెల 28 నుంచి జులై 18వ తేదీ వరకు రుద్ర సహిత త్రిశత చండీ మహాయాగాన్ని నిర్వహిస్తున్నారు. ఈ మహాయాగాన్ని హంపీ పీఠాధిపతి విరూపాక్ష విద్యారణ్య భారతి స్వామి చేతుల మీదుగా మహాయాగం కొనసాగనుంది. 28న ఉదయం 6 నుంచి గురదేవతా ప్రార్థన, గణపతి పూజ పుణ్య హవచనం, అంకురార్పణ, ధ్వజారోహణం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఆషాఢ మాసం బోనాల జాతర ఉత్సవాల్లో భాగంగా నిర్వహించే ఈ మహాయాగంలో దంపతులు పాల్గొని పూజలు చేయనున్నారు.

లోక కల్యాణార్థం మహాయాగం నిర్వహిస్తున్నాం..



ఈసారి జరిగే ఆషాఢ మాసం బోనాల జాతర ఉత్సావలను పురస్కరించుకొని ఆలయంలో రుద్ర రహిత త్రిశతచండీ మహాయాగాన్ని వైభవంగా నిర్వహించనున్నాం. భక్తులకు ఎలాంటి ఆపదలు రాకుండా ఆయురారోగ్యాలతో పాటు అష్టైశ్వర్యాలు కలగాలని కోరుతూ లోక కల్యాణార్థం ఈ మహాయాగం నిర్వహిస్తున్నాం.

– గాజుల అంజయ్య, మీరాలంమండి మహంకాళేశ్వర ఆలయ కమిటీ చైర్మన్

బోనాలు విజయవంతం చేసేందుకు సహకరించాలి



మాట్లాడుతున్న సౌత్ వెస్ట్‌జోన్ డీసీపీ చంద్రమోహన్

గోల్కొండ: బోనాలు విజయవంతం చేసేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలి సౌత్ వెస్ట్‌జోన్ డీసీపీ జి.చంద్రమోహన్ అన్నారు. గురువారం గుడిమల్కాపూర్‌లోని కింగ్ క్లాసిక్ గార్డెన్‌లో గోల్కొండ కోట బోనాలపై సమీక్షా సమావేశం జరిగింది. వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, వివిధ ఆలయాల ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బోనాలలో బందోబస్తు ఏర్పాట్లు పోలీసులకు సవాల్ లాంటివన్నారు. బోనాలను ప్రశాంతంగా నిర్వహించేందుకు బల్దియా, జలమండలి, విద్యుత్ శాఖ అధికారులతో పాటు ఇతర అధికారుల సహకారం అవసరమన్నారు. బోనాల ఊరేగింపునకు వ్యాపారులే కాకుండా బస్తీలు, కాలనీల వారు కూడా తమ సహాయ సహకారాలు అందించాలని కోరారు. గోల్కొండ కోట దర్బార్ మైసమ్మతో పాటు వివిధ ఆలయాల వద్ద జరిగే బోనాల్లో చైన్ స్నాచర్స్, పిక్‌పాకెటర్స్ ఆటలకు చెక్ పెట్టామన్నారు. ఆలయాల ప్రతినిధులు కూడా పోలీసులకు సహకరిస్తూ తాము నిర్వహిస్తున్న బోనాల వివరాలను సంబంధిత పోలీస్‌స్టేషన్‌లలో అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సౌత్ వెస్ట్‌జోన్ అదనపు డీసీపీ ఎక్బాల్ సిద్దిఖి, ఏసీపీ వెంకటరెడ్డి, సయ్యద్ ఫయాజ్, బల్దియా డీఎంసీ రేఖ, జలమండలి జనరల్ మేనేజర్ నాయక్‌తో పాటు బోనాల నిర్వహణ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

దూద్‌బౌలి నుంచి ఆర్టీసీ బస్సులు నడపాలి



ఆర్టీసీ ఈడీకి వినతిపత్రం అందజేస్తున్న రాజేష్ కుమార్

చార్మినార్: దూద్‌బౌలి నుంచి నగరంలోని పలు ప్రాంతాలకు ఆర్టీసీ బస్సులను పునఃప్రారంభించాలని హైదరాబాద్ డియాట్రిక్ట్ ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజా శేఖర్‌ని బహదూర్‌పురా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పులిపాటి రాజేష్ కుమార్ కోరారు. ఈ మేరకు ఆయనను జూబ్లీబస్ డిపోలోని తన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. కరోనా సమయానికి ముందు దూద్‌బౌలి నుంచి కోటి, వనస్థలిపురం, సికింద్రాబాద్‌తో పాటు పలు ప్రాంతాలకు వెళ్లడానికి 73, 72 వి/డి, 8 డి/బి బస్ సౌకర్యం ఉండేదని..కరోనా సమయంలో ఈ రూటులలో బస్ సౌకర్యాలన్నీ నిలిపివేశారని ఆయన దృష్టికి తీసుకెళ్లామన్నారు. పాఠశాల కళాశాలలకు వెళ్లే విద్యార్థులతోపాటు ఉద్యోగులు సైతం రవాణా సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. సాధ్యమైనంత వెంటనే ఆయా రూట్లలో బస్సులను నడపాలని కోరామన్నారు.

పాఠశాలను పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేయాలి



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న డిప్యూటీ ఐఓఎస్ హరినారయణ తదితరులు

యాకుత్‌పురా: పాఠశాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విద్యాశాఖ బహదూర్‌పురా మండలం–1 డిప్యూటీ ఐఓఎస్ కె.హరినారయణ సూచించారు. స్వచ్ఛత పరిశుభ్రతపై దారుషిఫాలోని మండల కార్యాలయంలో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు ఆరోగ్య సమస్యలు తలుత్తకుండా తరగతి గదులు, పాఠశాల పరిసరాలు, టాయిలెట్లు పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలల ప్రధనోపాధ్యాయులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పారిశుద్ధ్య కార్మికులకు సూచనలిస్తుండలన్నారు. అనంతరం పాఠశాలల రిసోర్స్ పర్సన్స్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కార్వాన్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలి




కలెక్టర్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కౌసర్

గోల్కొండ: కార్వాన్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ అన్నారు. గురువారం ఆయన హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందనను కలిశారు. ఈ సందర్భంగా ఆయన కార్వాన్ నియోజకవర్గానికి కావాల్సిన అభివృద్ధి పనుల ప్రతిపాదనలను జిల్లా కలెక్టర్‌కు అందించారు. నియోజకవర్గంలోని లంగర్‌హౌస్, గోల్కొండ, నానల్‌నగర్, కార్వాన్, జియాగూడ డివిజన్లలో అభివృద్ధి పనులు నెమ్మదిగా సాగుతున్నాయని దీన్ని వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్వాన్‌లోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి అసరమైన నిధులు కేటాయించాలని ఆయన కోరారు. నియోజకవర్గ పరిధిలోని ఇంకా ఎన్నో ప్రభుత్వ పాఠశాలలు సమస్యలతో సతమతమవుతున్నాయన్నారు. గోల్కొండ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల అభివృద్ధికి సైతం నిధులు కేటాయించాలని ఆయన కోరారు. మహిళా డిగ్రీ కళాశాలకు ప్రత్యేక భవనం లేదని భవన నిర్మాణానికి స్థలం కేటాయించడంతో పాటు నిర్మాణానికి సైతం నిధులు కేటాయించాలని ఆయన కోరారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి..

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కౌసర్ అన్నారు. గురువారం ఆయన హకీంపేట్‌లో పలువురికి మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వ సంక్షేమ పథకాల వల్ల నియోజకవర్గంలో వేలాది కుటుంబాలకు లబ్ధి చేకూరిందన్నారు.

రేషన్ కార్డులు వెంటనే మంజూరు చేయాలి



అధికారులను కలిసిన కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ యాదవ్, ధన్‌రాజ్ తదితరులు

సుల్తాన్‌బజార్: అర్హులందరికీ రేషన్‌కార్డులు వెంటనే మంజూరు చేయాలని టీపీసీసీ మీడియా కో ఆర్డినేటర్ శ్రీకాంత్ యాదవ్ డిమాండ్ చేశారు. గురువారం పౌర సరఫరాల శాఖ అధికారులను కలిసి రేషన్ కార్డులను మంజూరు చేయాలని విన్నవించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..ఇప్పటికే చాలా ప్రాంతాల్లో రేషన్‌కార్డులు ప్రజలకు అందుతున్నాయని అధికారులు గోషామహల్ నియోజకవర్గంలో ప్రజలకు రేషన్ కార్డులు ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. అంతేకాకుండా రేషన్‌కార్డులలో పేర్లు సవరించి చేసే రేషన్‌కార్డులను ఇవ్వాలన్నారు. ఇప్పటికే తమకు రేషన్‌కార్డుల మంజూరుపై ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. అధికారులు చిత్తశుద్ధితో ప్రజలకు రేషన్‌కార్డులు అందించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాయకులు ఎస్.ధన్‌రాజ్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ యోగారత్న అవార్డుకు రామకృష్ణ శాస్త్రి ఎంపిక



చార్మినార్: రాజన్న బావి ప్రాంతానికి చెందిన ప్రముఖ యోగా గురువు సంఘన బోయిన రామకృష్ణ శాస్త్రిని ఈ ఏడాది జాతీయ యోగా రత్న పురస్కార్–2025కు ఎంపిక చేసినట్టు తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ తెలిపారు. ఈనెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్రం నుంచి ఒక్కరికి ఇచ్చే ఈ అవార్డు ప్రదానం కోసం ఆయనను ఎంపిక చేశామని తెలిపారు. రామకృష్ణ శాస్త్రి 8 ఏళ్ల వయస్సు నుంచి ఢిల్లీలో యోగాసనాలు ప్రారంభించి ఐఏఎస్,ఐపీఎస్, ఎంపీ, ఎమ్మెల్యే, మినిస్టర్లకు, న్యాయవాదులకు, చలనచిత్ర కళాకారులకు, నటులకు న్యాయమూర్తులకు, కళాశాల, పాఠశాలలో 30 ఏళ్లుగా నిర్విరామంగా యోగా భ్యాసం చేయిస్తూ అందరికీ యోగా ద్వారా కలిగే ప్రయోజనాలు తెలియజేస్తున్నారన్నారు.


నేడు డయల్ యువర్ డీఎం

చాంద్రాయణగుట్ట: ఫారూఖ్‌నగర్ ఆర్టీసీ బస్సు డిపోలో ఈ నెల 20న డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు డీఎం వేదవతి ఓ ప్రకటనలో తెలిపారు. శుక్రవారం సాయంత్రం 4 నుంచి 5 గంటల నడుమ ప్రయాణికులు తాము ఎదుర్కొంటున్న బస్సు రూట్ సమస్యలు, బస్సులలో కలిగే అసౌకర్యాలు, సూచనలు, సలహాలు 73373 46169 ద్వారా తెలియజేయాలన్నారు.

హుండీ ఆదాయం లెక్కింపు

గోల్కొండ: గోల్కొండ జగదాంబిక మహంకాళి అమ్మవార్లకు భక్తుల ద్వారా వచ్చే హుండీ ఆదాయం పెరుగుతుందని ఆలయ కార్యనిర్వహణ అధికారి వసంత అన్నారు. గురువారం కోటలోని అమ్మవారి ఆలయ ప్రాంగణంలో అమ్మవారి హుండీని లెక్కించగా రూ.85080 ఆదాయం వచ్చింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..బోనాలు సమీపిస్తున్న సందర్భంగా కోటలోని అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తుల సంఖ్య కూడా పెరుగుతుందన్నారు. లెక్కింపులో బోనాల నిర్వహణ ఉత్సవ కమిటీ చైర్మన్ కె.చంటిబాబు, సభ్యులు ఎన్.శ్రీకాంత్, సంతోష్‌గౌడ్, అనిత తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు చేయూతనందిస్తాం



గోల్కొండ: పేద విద్యార్థులకు చేయూతనందిస్తామని పీస్ ఫోర్స్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మహ్మద్ నజీబ్ అన్నారు. గురువారం టోలిచౌకీలోని పీస్ ఫోర్స్ సొసైటీ కార్యాలయంలో సొసైటీ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన పదేళ్లుగా ప్రతియేటా పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు ఇస్తూ వారు ఉన్నత చదువులు చదివేలా అండగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యాలయ ఇన్‌చార్జి ఫహద్, సభ్యులు వంశీముదిరాజ్, ఇస్మాయిల్, మహ్మద్ ఖాలేద్, ఖలీఫాహుస్సేన్ తదితరులున్నారు.

నేడు అలియాబాద్ యూపీహెచ్‌సీలో హెచ్‌ఐవీ, టీబీ స్క్రీనింగ్ క్యాంపు

శాలిబండ: అలియాబాద్‌లోని యూపీహెచ్‌సీలో ఈ నెల 20న ఉదయం 10 గంటలకు హెచ్‌ఐవీ అండ్ టీబీ స్క్రీనింగ్ క్యాంపు, అవగాహన శిబిరాన్ని నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. బరువు తగ్గడం, దీర్ఘకాలిక దగ్గు, జ్వరం, విరోచనాలు, అలసట, నోటి పూతలు, చర్మపు దద్దుర్లు, తరుచూగా వచ్చే ఇన్‌ఫెక్షన్లు లేదా ప్రమాదకర ప్రవర్తన చరిత్ర వంటి లక్షణాలు ఉన్న వారు ఈ క్యాంపు హాజరుకావాలన్నారు. ఈ కార్యక్రమం కార్పొరేటర్ ఎండీ ముస్తాఫా అలీ ముజఫర్, ఎస్‌పీహెచ్‌ఓ డాక్టర్ అనితా రాణి, వైద్యాధికారిణి డాక్టర్ షఫియుల్లా బేగ్ సమక్షంలో కొనసాగుతుందన్నారు.

రేపు వేంకటేశ్వర స్వామి కల్యాణం



బ్రోచర్‌ను విడుదల చేస్తున్న ఆర్యవైశ్య సంఘం పురానాపూల్ కార్వాన్ ప్రతినిధులు

జియాగూడ: ఆర్యవైశ్య సంఘం పురానాపూల్ కార్వాన్ ఆధ్వర్యంలో ఈ నెల 21న వేంకటేశ్వర స్వామి కల్యాణం భారీ ఎత్తున నిర్వహిస్తున్నట్లు ప్రాజెక్ట్ కన్వీనర్ మాడిశెట్టి సదానందం గుప్తా, సంఘం అధ్యక్షుడు గుండా సురేష్ గుప్తా తెలిపారు. ఈ మేరకు గురువారం సంఘం భవనంలో వేడుకల బ్రోచర్‌ను సంఘం ప్రతినిధులతో విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. స్వామివారి కల్యాణంలో భాగంగా గణపతి లక్ష్మీ సుదర్శన యాగం, ఊరేగింపు మహోత్సవాలనూ నిర్వహిస్తున్నామన్నారు. 72 జంటలతో స్వామివారి కల్యాణం, 32 జంటలతో సుదర్శన యాగం, 9 హోమ గుండాలు, మహా అన్నప్రసాదం, రాత్రికి స్వామివారికి ఊరేగింపు తదితర కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ చైర్మన్ జల్వాడి ధనుంజయ్‌గుప్తా, ప్రధాన కార్యదర్శి జగిని యాదగిరిగుప్తా, కోశాధికారి చిగుళ్లపల్లి గోవింద్ గుప్తా, ఐపీపీ యాద శ్రీనివాస్‌గుప్తా, కో కన్వీనర్ అయిత కిషోర్ కుమార్‌గుప్తా, కో చైర్మన్‌లు మ్యాడం గోవింద్‌రాజ్ గుప్తా, పొమ్మయ్య గారి శ్రీకాంత్ గుప్తా, బచ్చు భాస్కర్ గుప్తా, గుడిపాటి వెంకటేష్ గుప్తా, నీల నర్సింహ గుప్తా పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో నల్ల పోచమ్మ ఆలయ వార్షికోత్సవం



హోమం చేస్తున్న ఆదర్ల మహేశ్ దంపతులు

గౌలిపురా: గౌలిపురా సీబీబీ క్వార్టర్స్‌లోని నల్ల పోచమ్మ ఆలయ 8వ వార్షికోత్సవాన్ని ఆదర్ల మహేశ్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఉదయం 5 గంటలకు అభిషేకం, గణపతి పూజ, పుణ్యాహవచనం, తోడసి మాత్రిక, మహాకాళి, మహాలక్ష్మి, మహా సరస్వతీ పూజ, నవగ్రహ, పంచలోకపాలక, అష్టదిక్పాలక పూజలు, అన్ని దేవతల హవనం, అనంతరం హోమం, పూర్ణాహుతి, బలిహరణం తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదర్ల మహేశ్, జ్యోతి దంపతులు, మధుసూదన్ రావు, లావణ్య దంపతులు, రాంమూర్తి, రమాదేవి దంపతులు, ప్రధాన కార్యదర్శి జిపి సురేశ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ కె.దేవేందర్, కొడి సురేందర్, ఎల్.రమేశ్, ఎ.దయానంద్, ఆదర్ల భార్గవ్, అఖిల్, కె.వెంకటేశ్ గౌడ్, డొంకి యాదగిరి, రవి కుమార్, బ్రహ్మానందం పాల్గొన్నారు.

యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం



యోగా కార్యక్రమంలో డాక్టర్ పి.లక్ష్మీదేవి తదితరులు

గౌలిపురా: యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని మోతీగల్లీలోని హోమియో ఆసుపత్రి ఆయూష్ డిపార్ట్‌మెంట్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.లక్ష్మీదేవి అన్నారు. గురువారం గౌలిపురా నుంచి లలితాబాగ్ రోడ్డులోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో 21న జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు యోగాపై అవగాహన శిబిరాన్ని నిర్వహించారు. విద్యార్థులతో యోగా ఆసనాలు చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మధుసూదన్ రావు, డాక్టర్ ఎస్.విజయ భాస్కర్, ప్రమీల, మంజుల, శ్రీదేవి, జి.నవనీత, జూనియర్ అసిస్టెంట్‌లు పి.అనిల్ కుమార్, ఎస్.సుదేష్ణ, ఎ.ఎస్.ఎం.వనజా, ఇంటర్న్‌షిప్ డాక్టర్‌లు ఎల్.గోపాలీ, ఎం.గీతాంజలి, సాయి ప్రియ, రచన, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

'వైజ్ఞానిక సదస్సులతో మేధోశక్తి పెంపొందుతుంది'



వైజ్ఞానిక సదస్సులో విద్యార్థులు

అఫ్జల్‌గంజ్: వైజ్ఞానిక సదస్సులతో మేధోశక్తి పెంపొందుతుందని స్ఫూర్తి ఇంజినీరింగ్ కళాశాల సెక్రెటరి ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. కర్ణాటకలోని కేఎల్ బీటెక్ యూనివర్సిటీ నిర్వహించిన ప్రయోగ్ వర్ష్, అవిన్య వర్ష్ సదస్సులో విద్యార్థులు పాల్గొని వచ్చిన సందర్భంగా కళాశాలలో గురువారం జరిగిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. తమ కళాశాల విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మారుతున్న సాంకేతిక రంగంలో ప్రావీణ్యం చెందే విధంగా తమ యాజమాన్యం కృషి చేస్తుందన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గిరిధర్ ఆకుల మాట్లాడుతూ..తమ కళాశాల విద్యార్థులకు సాంకేతిక విద్యతో పాటు పలు రకాల స్కిల్స్ విభాగాలలో నైపుణ్యం చెందే విధంగా నిరంతరం అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు డాక్టర్ గాయత్రి పావని, డాక్టర్ కరణం రమేష్, వాజిద, వెంకటరత్నం, రాజేష్, మార్పు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలి



బస్తీలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మేరాజ్, ఎమ్మెల్సీ, కార్పొరేటర్లు

యాకుత్‌పురా: అభివృద్ధి పనులు వేగంగా పూర్తిచేయాలని ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మేరాజ్ అధికారులకు సూచించారు. గంగానగర్ నాలా, యాకుత్‌పురా, షౌకాత్ జంగ్ దేవిడి, మాతాకా కిడికి, బీబీ కా అలావా తదితర ప్రాంతాల్లో గురువారం ఆయన మజ్లిస్ పార్టీ ఎమ్మెల్సీ మీర్జా రియాజుల్ హసన్ అఫాందిఁ, కార్పొరేటర్లు, అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..హైదర్ హోటల్ ప్రాంతాంలో రూ.45 లక్షలతో సీసీ రోడ్డు, రూ.20 లక్షలతో నాలా విస్తరణ పనులు చేపట్టామన్నారు. బీబీ కా అలావా పరిసరా ప్రాంతాల్లో కొనసాగుతున్న పనులను తక్షణమే పూర్తి చేయాలని అధికారులకు సూచించామన్నారు. ఈ పర్యటనలో రెయిన్‌బజార్, డబీర్‌పురా కార్పొరేటర్లు మహ్మద్ వసీవుద్దీన్, అలాందార్ వాలా జాహి, జీహెచ్‌ఎంసీ, జలమండలి అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



కేక్ కట్‌చేస్తున్న పొన్నం అశోక్‌గౌడ్, ఇతర సభ్యులు



బోయ నగేష్ ఆధ్వర్యంలో నోటు పుస్తకాలను పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నేతలు

సిటీ కోర్టులు: రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు నాంపల్లి క్రిమినల్ కోర్టులో గురువారం కాంగ్రెస్ పార్టీ లీగల్‌సెల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. టీపీసీసీ లీగల్‌సెల్ స్టేట్ చైర్మన్ పొన్నం అశోక్‌గౌడ్ హాజరై కేక్ కట్‌చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ నాయక త్వం దేశానికి అవసరమైన మార్గదర్శక శక్తి అన్నా రు. టీపీసీసీ లీగల్‌సెల్ స్టేట్ వైస్ చైర్మన్ తిరుపతి వర్మ, టీపీసీసీ హైదరాబాద్ జిల్లా చైర్మన్ కిషన్ రాజ్ చౌహాన్, మెంబర్లు అశోక్ రెడ్డి, వేణుగోపాల్‌గౌడ్, నాంపల్లి కోర్టు న్యాయవాదులు, రాజ్ కుమార్, రఘు, హనీఫ్‌ఖాన్, సాయికుమార్ పాల్గొన్నారు.

నోటు పుస్తకాల పంపిణీ..

చాంద్రాయణగుట్ట: రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ చాంద్రాయణగుట్ట నియోజకవర్గం ఇన్‌చార్జి బోయ నగేష్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ పేదలకు అన్ని వేళలా అండగా ఉంటుందన్నారు. మానుకొండూరు మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్, పీసీసీ కో ఆర్డినేటర్ సుబ్రహ్మణ్యం, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అల్లం భాస్కర్, కార్యదర్శి, వెంకటేష్ ముదిరాజ్, నర్సింగ్ గౌడ్, రాజేందర్ పాల్గొన్నారు.

గాంధీ భవన్‌లో..

అబిడ్స్: రాహుల్ గాంధీ నేతృత్వంలోనే భారత్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని టీపీసీసీ కార్యదర్శి మనిలాల్ షా పేర్కొన్నారు. గురువారం గాంధీ భవన్‌లో జరిగిన రాహుల్ గాంధీ జన్మదిన వేడుకల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. పేద, బడుగు వర్గాల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే కొనసాగుతుందన్నారు. పురుషోత్తమ్ గుప్తా, ఠాకూర్ రవీందర్ సింగ్, నీరంజన్, సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.